సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

విచ్చల విడిగా బెల్టు షాపులకు
మద్యం సరఫరా

అధిక లాభాలే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్న వైన్స్ యాజమాన్యం

నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు

బార్లను తలపిస్తున్న పర్మిట్ రూముల ఏర్పాట్లు

పట్టించుకోని ఎక్సైజ్ శాఖా అధికారులు

కొడిపల్లి మేజర్ న్యూస్

విచ్చల విడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తూ,నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి బార్లను తలపించేలా పర్మిట్ రూములు నిర్వహిస్తున్నా సంభందిత ఎక్సైజ్ శాఖా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హంగా మారింది.అధిక లాభాలే లక్ష్యంగా భావించి బెల్టు షాపులనుప్రోత్సహిస్తున్న

మిగతా 2 లో..

ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం
పనిచేస్తుంది

దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట.

స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణం.

పేదలకు అండగా ప్రభుత్వం.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం

మిగతా 2 లో..

వినాయక నిమజ్జనానికి
సర్వం సిద్ధం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.గురువారం కలెక్టర్ మెదక్ మండలం కొమటూరు చెరువు వద్ద మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..గణేష్ నిమజ్జనానికి. సర్వం సిద్ధం చేసినట్లు 192 అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనుండటంతో,30 మంది గజ ఈత గాళ్లు, 30 మంది శానిటేషన్ వర్కర్స్ రెండు విడతలగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, సురక్షితంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను

తులం బంగారం హామీని
నిలబెట్టుకోవాలి

ఎంపీ రఘునందన్

2 లో..

నిస్వార్థ నాయకులు హరీష్ రావు

-ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి.

కొల్చారం మేజర్ న్యూస్....

నర్సాపూర్ నియోజకవర్గం సెప్టెంబర్ 04,గురువారం (నర్సాపూర్) : కేసీఆర్ కి కుడిభుజంలాంటి హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీకి నిజమైన

మిగతా 2 లో..

నైవేద్యాల సమర్పణ

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్

పెద్దశంకరంపేటలోని మాధవనగర్ కాలనీలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద వినా యకుడి చెప్పన్నోబ్ కార్యక్రమంలో భాగంగా 56 రకాల స్వీట్లు, వంటకాలను గరు వారం మహిళలు కాలనీవాసులు స్వామివారికి సమర్పి ంచారు. ప్రత్యే కంగా పలు రకాల స్వీట్లతో పాటు వివిధరకాల వంటకాలను తయారు చేసి స్వామివారికి సమర్పించారు. వివిధ రకాల పూలతో పాటు నైవేద్యాలను అందంగా సర్వాంగ సుందరంగా అలంకరించి స్వామివారి ముందంచారు.

కేజీబీవీలు ప్రథమ స్థానంలో నిలవాలి

అదనపు కలెక్టర్ నగేష్

రామాయంపేట మేజర్ న్యూస్

గురువారం రోజు జిల్లా అదనపు కలెక్టర్ కోమటిపల్లిలోని కెజిబివి రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలను సందర్శించారు.విద్యార్థినిల విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ కేజీబీవీలు ఉత్తమ విద్యా ప్రమాణాల దిశగా ముందుకు పోతున్నాయని, విద్యార్థినిల సామర్థ్యాలను పరిశీలించి. సంతృప్తి చెందారు.తాజా కూరగాయలు ఆహార పదార్థాలు నాణ్యత ఉండాలని మంచి భోజనం అందించాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు..

తులం బంగారం హామీని నిలబెట్టుకోవాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 4: కలెక్టరేట్ మేజర్ న్యూస్.

మెదక్ ఎంపీ రఘునందన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తులం బంగారం హామీపై నిలదీశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గురువారం జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “మంత్రి దామోదర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వచ్చే కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలి” అని సూచించారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విస్తరించి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు.ప్రజల సౌకర్యం, రహదారి రవాణా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకులు హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి..)

సంపద. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేయడం తెలంగాణకే నష్టం.కేసీఆర్ చెప్పిన ప్రతి పనిని నిస్వార్థంగా చేసి, కార్యకర్తగా నేతగా ఎమ్మెల్యేగా మంత్రిగా అందరికీ అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పనిచేశారు. కాంగ్రెస్ డొల్లతనాన్ని శాసనసభలో వాదనలతో నిలదీయడం ఆయన ప్రతిభకు నిదర్శనమణి గురువారం ఎమ్మెల్యే సునితారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఇలాంటి నాయకుడిపై ఆరోపణలు చేయడం విడ్డూరం. కాంగ్రెస్ కుట్రలకు తోడ్పడేలా కొన్ని వ్యాఖ్యలు రావడం ప్రజలు గమనిస్తున్నారు. పార్టీ గుర్తు, జెండా రంగు, ఉద్యమ మార్గదర్శకంపై టీఆర్ఎస్ ఆవిర్భావానికి ముందే కృషి చేసిన నాయకుడు హరీష్ రావు. పార్టీలో ఏ శాఖఇచ్చినా సమర్థవంతంగా నడిపిన వ్యక్తి ఆయన..పార్టీ లో ఎవరికైనా కె సి ర్ మాటే శిరోధార్యం .పాలమూరు పర్యటనలో రేవంత్ వ్యాఖ్యలు గర్హనీయమైనవి. టీడీపీతో పోల్చడం అవగాహనారాహిత్యం, అపరిపక్వతనం. శాసనసభ లో, కాళేశ్వరంపై 30 సార్లు మైక్ కట్ చేసినా, హరీష్ రావు వాదనలతో కాంగ్రెస్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించారు

ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుంది

(మొదటి పేజీ తరువాయి..)

సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులో పంపిణీ, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి, జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్,మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి ,టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పేదలకు రుణ సహాయం బి సి, ఎస్ సి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ అందించడం సహాయక సంఘాల మహిళలకువడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఇలాంటి పథకాల ద్వారా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 39,000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక కుటుంబానికి నూతన రేషన్ కార్డు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వైద్య సేవల మెరుగు కోసం సంగారెడ్డి లో వైద్య కళాశాల స్థాపన 500 పడకల కొత్త ఆసుపత్రి శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేదలకు ఇందిరమ్మ గృహ కేటాయింపులు కూడా త్వరలో వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు.

కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలో 213 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.సంగారెడ్డి మండలానికి సంబంధించి 15 మంది లబ్ధిదారులకు, సదాశివపేట మండలానికి 75 మంది లబ్ధిదారులకు కొండాపూర్ 17 మంది లబ్ధిదారులకు, కంది మండలానికి సంబంధించి ఆరుగురికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. షాదీ ముబారక్ పథకంలో భాగంగా నియోజకవర్గంలోని 123 మంది లబ్ధిదారులకు రూ .1 కోటి 23 లక్షల 14 వేల 27 7 రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు సంగారెడ్డి మండలంలో 46 మంది లబ్ధిదారులకు, సదాశివపేట మండలంలో 64 మంది లబ్ధిదారులకు కొండాపూర్ లో 9 మందికి కంది మండలంలో నలుగురికి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు: జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య.జిల్లాలో రేషన్ కార్డుల కోసం 68 వేల దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినట్లు వీటిలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. రేషన్ కార్డులో పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు అర్హులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటే ఆన్లైన్లో మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో నూతన రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. జూన్ నెలలో మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం ను ఒకేసారి పంపిణీ చేసినట్లు ఈ నెల నుండి నూతన రేషన్ కార్డులకు, పాత రేషన్ కార్డులలో జత చేయబడిన వ్యక్తులకు సంబంధించి బియ్యం పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు జిల్లాలో నూతన రేషన్ కార్డులు 38526 మంజూరు కాగా పాత రేషన్ కార్డులలో68883 మంది లబ్ధిదారులు అదనంగా చేర్చినట్లు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి 8735.964 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా 4 లక్షల 10 వేల652 రేషన్ కార్డులకు పంపిణీ చేసేలా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.సంగారెడ్డి నియోజకవర్గంలోని 160 సంఘాలకు మెప్మా ద్వారా మొత్తం రూ.25,21,97,000/- నిధులు పంపిణీ చేయబడినట్లు,ఈ నిధులు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి, స్వయం ఉపాధి కార్యక్రమాల అభివృద్ధికి ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం సంగారెడ్డి చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

విచ్చల విడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా

(మొదటి పేజీ తరువాయి..)

వైన్స్ యాజమాన్యం. ఇంత జరుగుతున్నా తమకు ఏమి తెలియనట్టుగా విదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది. వివరాల్లోకి వెళితే కొడిపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్టు షాపులకు ఇష్టానుసారంగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. అట్టి బెల్టు షాపుల నిర్వహకులు మాత్రం యధేచ్ఛగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అలాగే మండల కేంద్రంలోనీ వైన్స్ షాపు వద్ద నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములను పెద్ద పెద్ద రేకులతో షెడ్డు లను నిర్మించి అందులో బెంచీలను , బల్లలను వేసి యదేచ్ఛగా సిట్టింగులను నడిపిస్తున్నారు. వైన్ షాపుల నిర్ణీత కొలతల ప్రకారం ఒక చిన్న గదిలో మాత్రమే పర్మిట్ రూంలో నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి బెంచీలు గాని బల్లలు గాని వేయకుండా నిర్వహించాలి. గ్లాసులు మందు సీసాలు పెట్టుకునేందుకు మాత్రమే వాల్ చెక్కలను వేయాలి. కానీ వైన్స్ షాపు యజమానులు పెద్దపెద్ద షెడ్డులను ఏర్పాటు చేసి సిట్టింగ్ లను నిర్వహిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులకు నెలనెలా మామూలు ముట్టచేపుతు బార్లను తలపించేలా పర్మిట్ రూములను నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైన్స్ షాపుల వద్ద ఏర్పాటు చేస్తున్న వసతులు బార్లలో కూడా ఉండడం లేదన్న చర్చ సాగుతోంది. బార్లను మైపరిపించేలా వైన్స్ షాపులు ఉండటం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్ వద్ద పర్మిట్ రూమ్ లో కాకుండా మరీ యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నా పోలీసు, ఆప్కారి శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదని పలువురు వాపోతున్నారు. వైన్స్ నిర్వాహకులు మాత్రం అంతా తామే చూసుకుంటామని సంబంధిత అధికారులకు తెలిపి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. వైన్స్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్ రూములలో సకల వసతులు ఉండేలా వైన్స్ యజమానులు దృష్టి పెడుతున్నారు. ఇదిలా ఉండగా మద్యం షాపు గ్రామానికి దగ్గర్లో ఉండడం అదికూడా రోడ్డుకు పక్కనే ఉండటంవలన మహిళా పాదచారులకు అటు వైపు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్తితి నెలకొంటుంది. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు గా వ్యవహరిస్తూ సోధ్యం చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోనీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయం పై స్థానిక ఎక్సైజ్ సిఐ వివరణ కోరడానికి ప్రయత్నం చేయగా సెల్ ఫోన్ సిగ్నల్స్ కి అందుబాటులో లేరు.

మండపం వద్ద అన్నదానం

తూప్రాన్: మేజర్ న్యూస్.

తూప్రాన్ పట్టణంలోని ముదిరాజ్ బస్తీలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన గణేష్ మండపం వద్ద బుదవారం దుర్గం నాగేష్ సబిత దంపతులచే విశేషపూజలు,అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.పురోహితులు శలాక రాజేశ్వర్ శర్మచే గోమాతకు ఘనంగా పూజలు నిర్వహించిన అనంతరం జరిగిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో బస్తీ ప్రజలు పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు. పలువురు కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల నాయకులు, స్థానిక జర్నలిస్టులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు

తూప్రాన్ : మేజర్ న్యూస్

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం పెంపుడు కుక్కలకు హైదరాబాద్ బ్లూ క్లాస్ సంస్థ ఆధ్వర్యంలో యాంటీ రేపేస్ టీకాలను మున్సిపల్ కమిషనర్ రెడ్డి గణేష్ రెడ్డి, ఉచితంగా టీకాలు పంపిణీ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లల్లో పెంచుకున్న కుక్కలకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరంగా పెంచుకున్న కుక్కలు ప్రభుత్వం నుంచి ఉచితంగా టీకాలు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పశువైద్య మండల వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి, హైదరాబాద్ బ్లూ క్రాస్ డైరెక్టర్ కుమారి, మున్సిపల్ సిబ్బంది భాస్కర్ , మధు, సాయిలు,పాల్గొన్నారు,

ఘనంగా మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

పాపన్నపేట మేజర్ న్యూస్:

కళా ఉత్సవ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో రాణించాలని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి సూచించారు.మండల కేంద్రమైన పాపన్న పేట ఉన్నత పాఠశాల లో గురువారం ఆయన మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలను ప్రారంభించారు. సందర్భంగా నృత్యం, పాటలు, వాయిద్యాలు పోటీ నిర్వహించారు. నృత్య పోటీలలో సోలో విభాగం లో సంధ్య (పాపన్నపేట ఉన్నత పాఠశాల) ,గ్రూప్ విభాగం లో (సూత్రిక గ్రూప్) పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం సాధించగా..యూసుఫ్ పేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం , వాయిద్యాల పోటీల్లో బాలాజీ (పొడిచన్ పల్లి ఉన్నత పాఠశాల)ప్రథమ స్థానం, సాయి తేజ(జూనియర్ కళాశాల ,పాపన్నపేట)ద్వితీయ స్థానం, పాటల పోటీల్లో. సోలో విభాగం లో దీపిక (పాపన్నపేట జూనియర్ కళాశాల) గ్రూప్ విభాగం లో కీర్తన గ్రూప్(కొత్తపల్లి ఉన్నత పాఠశాల) ప్రథమ స్థానం పొందారు . ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా నాగభూషణం, సాయి సిరి వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ , శ్రీనివాసరావు ఉపాధ్యాయులు అంజాగౌడ్ నాగరాజు, అనిల్, మోహన్ రావు విశ్వనాథ్, నర్సింలు పరుశరాములు, రమేష్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

చట్టలపై అవగాహన కలిగి ఉంటేనే భరోసా

విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలి.అదనపు ఎస్పీ ఎస్. మహేందర్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

విద్యార్థులకు చట్టపరమైన అంశాలపై అవగాహన కలిగి ఉంటే భరోసా ఉంటుందని అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. మెదక్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో టీజీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజీలో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ పద్ధతులను ప్రదర్శించామన్నారు .భరోసా సేవలు, బాలికల భద్రత, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజ్ చట్టం పరిణామాలు, స్వీయరక్షణ పద్ధతులు, విద్య ప్రాముఖ్యత, లక్ష్య నిర్ధారణ, సానుకూల ప్రవర్తన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గుర్తించడం, సోషల్ మీడియా వినియోగం, హెల్ప్‌లైన్ నంబర్లు, టి-సేఫ్ యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. ఫిల్లిస్ క్రిస్టల్ మెథడ్ ద్వారా మానసిక శాంతి, అవగాహన పెరుగుతుందని అన్నారు . మేపోల్ యాక్టివిటీ ద్వారా ప్రతికూల ఆలోచనలు తగ్గుతాయని, బీచ్ బాల్ థెరపీతో భయం, అసురక్షిత భావాలు తొలగుతాయని తెలిపారు. గోల్డెన్ సర్కిల్ ,స్టార్ థెరపీల ద్వారా విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగగలరని అన్నారు. ఈ పద్ధతులను విద్యార్థులు ప్రతిరోజూ సాధన చేయగలిగేలా పీటీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. యువతకు చట్టపరమైన అవగాహన, భద్రతా చర్యలు, మానసిక ఆరోగ్య పద్ధతులపై అవగాహన కల్పించడమే,ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ స్వేత, కౌన్సిలర్ సౌమ్య, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



అలరించిన కళా ఉత్సవ్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని మండల విద్యాధికారి మధు మోహన్ అన్నారు. హవేళిఘనాపూర్ మండల స్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవ్ -2025 అలరించింది .గురువారం మెదక్ జిల్లా హవేళి ఘణపూర్ మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమలో ఉన్న కళలను ప్రదర్శించడానికి ప్రభుత్వం కల్పించిన చక్కటి వేదిక కళా ఉత్సవ్ అని అన్నారు. .విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికితీసేందు మండల స్థాయి కళా ఉత్సవాలు ఎంతో ఉపయో గపడుతాయన్నారు. ఇందులో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి జిల్లా స్థాయి ,రాష్ట్ర స్థాయికి పంపిస్తామన్నారు. ఈ ఉత్సవాలు విద్యార్థులకు ఒక వరం లాంటిదని, చిన్నప్పటి నుంచే కళల పట్ల ఆసక్తిని పెంచుకో వాలన్నారు.కళలతో మానసిక ఉల్లాసం, విజ్ఞానంతో పాటు ఉపాధి సైతం లభిస్తుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన తమ నృత్యాలు, ఏక పాత్రాభినయం, చిత్ర లేఖనం, మిమిక్రీ తో అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో హవేళి ఘణపూర్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్యం,ప్రిన్సిపాల్ సృజన ,బుర్ర సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో 58 మంది ఉత్తమ ఉపాధ్యాయులు .

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్

మెదక్ జిల్లాలో 58 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాధికారి డాక్టర్. ప్రొఫెసర్ రాధా కిషన్ తెలిపారు.ఈ నెల 6న జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఆడిటోరియంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించనున్నట్లు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికైన ఉపాధ్యాయులకు బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో జిహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్లు,భాష పండితులు, పీజీటీ,టీజీటీ,ఎస్జిటి ఉపాధ్యాయులున్నారని డిఇఓ వివరించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ..గతంలో చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వీరు మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా అను విద్యారంగంలో ముందు తీసుకెళ్లాలన్నారు.గత సంవత్సరం పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచిన ఉపాధ్యాయులను హరితహారం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మొక్కలు నాటి సంరక్షించిన ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

అన్న ప్రసాద వితరణ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని సిరూర్ గ్రామంలో శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో కొలువు తిరీన గణనాథుని దగ్గర ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణను చేయడం జరిగింది గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్నేశ్వరుని చల్లని దీవెనలతో గ్రామంలోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో సురక్షంగా ఉండాలని అని ఆ గణనాథునికి వేడుకున్నారు మరియు లడ్డులు వేలంపాటలో తదితరులు పాల్గొని లడ్డును తక్కించుకున్నారు అనంతరం ఆటపాటలతో గణనాథుని నిమజ్జనం చేశారు యొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

శ్రావణమాస ముగింపు వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్

వీరశైవ లింగాయత్ సమాజం ఎర్ల బజార్ సదశివాపేట వారిచే శ్రావణమాసం మండలము ముగింపు సందర్భంగా ఉమామహేశ్వర వ్రతము లో అధ్యక్షులు గందిగారాజు, అమరాధి రాచన దంపతులు లచే పూజారి బసవరాజ్ స్వామి గారు ఉమామహేశ్వర వ్రతము నిర్వహించారు, పూజా కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ బీబీ పాటిల్ గారు పూజా కార్యక్రమం నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ సదాశివపేట్ లో సదాశివాయంగా మారిందని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ గారు, చింతా గోపాల్ గారు, చింత సాయి వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు అడికే జగదీశ్వర్, కోట గుండప్ప, శ్రీనివాస్, శివశరణప్ప, శివచంద్ర కుమార్ పాటిల్, ప్రసాద్ మధు శేఖర్ జిల్లా అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్ జిల్లా నాయకులు శివరాజ్, అరుణ్ కుమార్ శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షులు మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, మహిళా అధ్యక్షురాలు అరుణ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, వినోద్, విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశం,వీరు,వైద్యనాథ్,నర్సింల,నాగు, మరియు మహిళా సభ్యులు కవిత, అన్నపూర్ణ,శశికళ, శిరీష, పల్లవి ,సంధ్యా ,రమా ,స్వాతి సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి, లలిత సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

కొల్చారం మేజర్ న్యూస్....

కలలకు కలపవల్లి కొల్చారం కొల్చారం మండల కేంద్రం ప్రజాపరిషత్తు కార్యాలయంలో జరిగిన కళా ఉత్సవ్ ఆహుతులను ఆకట్టుకుంది ఎంతోమంది చిన్నారులు చక్కని వేషధారణతో తమతమ కళలను ప్రదర్శించడం జరిగింది వివిధ పాఠశాల నుండి వచ్చినటువంటి చిన్నారులు వారి ఉపాధ్యాయుల వద్ద శిక్షణ పొంది చక్కటి కలను ప్రదర్శించి ఆహుతల యొక్క చప్పట్లకు చురకొన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందినటువంటి వారు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయి అందులో పాల్గొని మండలము మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగింది జడ్జిలుగా శ్రీమతి సరిత శ్రీమతి గీత, ప్రియాంక మరియు పాఠశాలల నుంచి పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి నియోజక వర్గం లో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , కొత్త రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కళ్యాణ లక్ష్మి చెక్కులు, నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. తదనంతరం సంగారెడ్డి చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు.సంగారెడ్డి పట్టణంలో 500 పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరావు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు

జిన్నారం మేజర్ న్యూస్:

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అలీనగర్ తెలంగాణ కాలనీ సర్వే సంఖ్య 27లో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు రెవెన్యూ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు చేసిన నామ మాత్రపు చర్యలు తీసుకోవడంతో మరోసారి రాత్రికి రాత్రే బేస్మెంట్ నిర్మాణం జరిగిందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అన్నప్రసాద కార్యక్రమం

అమీన్ పూర్ మేజర్ న్యూస్.

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం చౌరస్తాలోని అన్నదాత దండు నిర్మల రమేష్ యాదవ్ సహకారంతో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క అన్నప్రసాద కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు తదితర పార్టీలకు చెందిన ఉన్నత రాజకీయ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసి లు సందర్శించినారు. మరియు పోలీస్ శాఖ అధికారులు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి అమీన్ పూర్ సీఐ నరేష్ , హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై డి,ఈ చంద్ర చంద్రశేఖర్ , మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి మరియు అమీన్ పూర్ మున్సిపాలిటీలోని పలు కాలనీలకు చెందిన అధ్యక్షులు కాలనీవాసులు పెద్ద ఎత్తున సందర్శించుకుని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు, అనంతరం అన్నదాన కార్యక్రమంలో 5 వేలకు పైగ భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. నిర్వాహకులు వచ్చిన అతిథులను ఘనంగా సన్మానించారు.మరియు శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారు అన్నదాత దండు నిర్మల- రమేష్ యాదవ్ %ఽ% విగ్రహ దాత ఈ రామిరెడ్డి లను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమీన్ పూర్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, శివాలయం చైర్మన్ భైసా సుధాకర్ యాదవ్, కమిటీ సభ్యులు పి శ్రీనివాస్, వి మల్లేష్ యాదవ్, మచందర్, బి శ్రీనివాస్ యాదవ్, ఏ ఈశ్వర్ రెడ్డి, డి మల్లేష్ యాదవ్, పి శ్రీనివాస్ రెడ్డి, పీహెచ్ రాములు గౌడ్, బి కృష్ణ యాదవ్, డి సత్యనారాయణ రెడ్డి, పి భిక్షపతి, కే జంగయ్య, కే శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ కు ఘన సన్మానం

జహీరాబాద్ మేజర్ న్యూస్ :

నూతన తహసీల్దార్ గా కోహిర్ మండలానికి బదిలీపై విచ్చేసిన తహసీల్దార్ సుప్రియకు ఘనంగా సన్మానించారు. గురువారం కోహీర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గరుగుబాయ్ అశోక్ ఆధ్వర్యంలో డీలర్ల సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, మండల సెక్రటరీ జె. అనంత్ రామ్, డీలర్లు మహేష్, ఈశ్వరయ్య, నర్సిములు, వీరన్న, వీరేశం, ఆనందం, శ్రవణ్, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్ఐ రాజేష్ అన్నారు. గ్రామంలోని స్థానిక మల్కా చెరువు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో జెసిబి ద్వారా పొదలను తొలగించారు. చెరువులో నిండుకుండలా ఉండడంతో ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.నిమజ్జన సమయంలో వినాయక మండపాల నిర్వహకులు జాగ్రత్తలను పాటించాలని చిన్నపిల్లలను చెరువుల వద్దకు తీసుకు వెళ్ళొద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథుడు..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో బీరప్ప ఫ్రెండ్స్ యూత్ ఏడవ వార్షికోత్సవంలో భాగంగా ఆ విగ్నేశ్వరునికి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలను సమర్పించి గురువారం సాంప్రదాయ పద్ధతులలో డోలు చప్పులు నృత్యాల మధ్య నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు పూజలు అందుకొని తొమ్మిది రోజుల్లో భాగంగా వినాయకుడిని స్థానిక మల్కా చెరువులో నిమజ్జనానికి తరలించామన్నారు. ఆ స్వామి వారి కృప గ్రామస్తులపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బీరప్ప ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు ఎం. పోచయ్య,ఉపాధ్యక్షులు మహేష్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దామర చెరువును తనిఖీ చేసిన హైడ్రా బృందం

చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లు పరిశీలన సర్వే జరిపి చెరువు ఆక్రమణకు గురైతే చర్యలు

జిన్నారం మేజర్ న్యూస్:

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే సంఖ్య 21 లో దామరచెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్న ఫిర్యాదు పై హైడ్రా అధికారుల బృందం గురువారం దామర చెరువును సందర్శించి పరిశీలించారు. ఈ మేరకు హైడ్రా సిఐ బాలగోపాల్, పైడ్రా డి ఈ అర్చన మాట్లాడుతూ.. దామర చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో తేజ కస్ట్రక్షన్స్, మైత్రి హోమ్స్ అక్రమంగా విల్లాల నిర్మాణం చేపడుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో చెరువును పరిశీలించడం జరిగిందన్నారు. చెరువు కబ్జాకు గురైన తీరును అన్ని కోణాల్లో సర్వే చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఎక్కడైనా చెరువులు,కుంటలు, నాళాలు కబ్జా గురైనట్లు తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు ఉంటాయని అధికారులు బృందం స్పష్టం చేసింది. కార్యక్రమంలో హైడ్రా ఎమ్మార్వో హర్దీప్ సింగ్, ఎమ్మార్వో దేవదాస్, సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

గణేష్ లడ్డు వేలం పాటలో 52 వేల రూపాయలకు దక్కించుకున్న అందోల్ నియోజవర్గం కురుమ సంఘం అధ్యక్షుడు

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్

మండలంలోని శంషోద్దిన్ పూర్ గ్రామంలో శ్రీ వీర హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని ప్రతిష్టించిన వినాయకుడి 03/09/2025 నాడు సాయంత్రం చివరి పూజ చేసి లడ్డు వేలం వేయడం జరిగింది అందులో భాగంగా రాయికోడ్ మండలలోనే అత్యధికంగా 5200 రికార్డు స్థాయి లో అందోల్ నియోజవర్గం కురుమ సంఘం అధ్యక్షుడు నాగభూషణం కైవసం చేసుకోవడం జరిగింది.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు నాగభూషణం గారికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు ఆ గణనాథుని ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆశీస్సులు ఉండాలని కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు దీవించారు అనంతరం నాగభూషణం గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి ఆ విగ్నేశ్వరుని చల్లని దీవెనలతో గ్రామ ప్రజలు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథునికి వేడు ఉన్నానని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని గణనాథుని నిమర్జనం చేయడం జరిగింది

గణేష్ గడ్డలో భక్తుల సందడి

రూట్లన్నీ గణేష్ గడ్డ వైపు... భారీగా తరలివచ్చిన భక్తజనం...

9 వ రోజు లక్ష్మీగణపతిగా దర్శనమిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామి

పటాన్ చేరు మేజర్ న్యూస్

పటాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ సిద్ధి వినాయక స్వామి, నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కావడంతో గణేష్ గడ్డ - కు - భక్తుల రద్దీ పెరిగింది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భక్తులు ఆలయ ప్రాంగణం కు చేరుకొని నూట ఒక్క ప్రదర్శనలు చేశారు, అలాగే ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు, భక్తుల సందడితో కిక్కిరిసింది. శ్రీ సిద్ధి వినాయక స్వామి దర్శనం కోసం క్యూ లైన్ లలో, భక్తులు నిలబడ్డారు. భక్తులు మొక్కులు చెల్లించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంతం, పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.భక్తుల వివరణ కోరగా.... గణేష్ గడ్డలో వెలిసిన శ్రీ సిద్ధి వినాయక స్వామి మొక్కులు, మొక్కుకున్న భక్తుల కోరికలు నెరవేరుస్తాడు, ఎందరో భక్తులు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలుగా, ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. నవరాత్రులు చివరి రోజు కాబట్టి గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి దర్శనం కొరకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఎన్ని ఇబ్బందులు పడ్డ క్యూ లైన్ లలో ఓపికతో ఉండి సిద్ధి వినాయక స్వామి దర్శనం చేసుకున్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు నిత్య అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఆలయ కమిటీ సభ్యులు సమకూర్చారు.

అన్నదాన కార్యక్రమనికి సహాయం

కొండాపూర్ మేజర్ న్యూస్

కొండాపూర్ మండల పరిధిలోని చర్లగోపులారం గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి హనుమాన్ దేవాలయం వద్ద వినాయక మండపాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 25వేల రూపాయలను మండపాల నిర్వాహకులకు అందజేసి అన్నదానానికి సహకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర రెడ్డిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన గ్రామానికి సేవ చేయడం, దేవాలయాల అభివృద్ధికి తోడ్పడటం, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు సహాయం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.

కొవర్టు రాజకీయ నాయకులను నమ్మకూడదు

స్థానిక ఎన్నికలు ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగురావేయాలి

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజీకవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి....

తోగుట..

పార్టీ లో ఉండి కోవర్ట్ రాజకీయం చేసె నాయకులను నమ్మకూడాన్ని,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,అన్నారు గురువారం రోజున మండల పరిధిలోని తుక్కాపూర్ లక్ష్మి నరసింహ్మ హల్ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్నికలో సమయంలో వచ్చి పార్టీ ఓటు వేయని వాళ్ళు కూడా నేడు మాట్లాడం విడ్డురంగా ఉందాన్ని,పార్టీ లో గ్రూపు రాజకీయాలు చేస్తే ఊరుకోమ్మన్నారు,పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, వచ్చే స్థానిక ఎన్నికలు కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు తీసుకెళ్లలన్నారు, జడ్పిటిసి, ఎంపీటీసి,సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగురా వేయాలని, సూచిం చారు,ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాందారి నరేందర్ రెడ్డి,పార్టీ నియెజి కావర్గ కో ఆర్డినేటర్ విజయ్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ఉపాధ్య కులు అనిల్. ఉప్పలయ్య, శ్రీనికార్ రెడ్డి, భూపాల్ రెడ్డి,లింగాల కృష్ణ,మాజీ సర్పంచ్ సిలువేరీ రాంరెడ్డి, తోయేటి ఎల్లయ్య, కుంభంబాల్ రెడ్డి, నాయకులు, మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, వెంకటేశం. పాచ్చయ్య. రవీందర్త పాల్గొన్నారు...

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మద్దూర్/మేజర్ న్యూస్...

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ ఇంటింటికి ఫీవర్ సర్వే తో పాటు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలు చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంట్లో పాత పాడైన పాత్రలలో నీరు నిలవకుండా చూసుకోవాలని తడి చెత్త పొడి చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేసి ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అందోల్ ను ఆదర్శంగా తీసుకోవాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఇందిరమ్మ మోడల్ హౌస్ లో ప్రారంభించిన మంత్రి

అందోల్ మేజర్ న్యూస్:

అందోలు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే నా ఏకైక లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహా అన్నారు. గురువారం నియోజకవర్గంలోని చౌటకూర్, అందోలు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. గత 50 ఏండ్లకు పైగా అందోలు నియోజకవర్గ ప్రజలు మా కుటుంబానికి ఆదరిస్తున్నారని గుర్తుచేశారు. వారికి ఏల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. తాను ఏ శాఖకు మంత్రిగా పనిచేసినా, ఆ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులను చేపట్టానన్నారు. సింగూరు కాలువకు శాశ్వత పరిష్కారంగా సిమెంట్ లైనింగ్ ఏర్పాటుకు రూ.168 కోట్లను మంజూరు చేయించి, పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సింగూరు ప్రాజెక్టు, అందోలు పెద్ద చెరువు వద్ద ఇకో టూరిజం, సాంస్కృతిక ప్రదర్శన శాలలుగా తీర్చిదిద్దేందుకు రూ.10 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందోలు వద్ద 150 పడకల ప్రభుత్వాసుపత్రి, నర్సింగ్ కళాశాల భవనాల పనులు జరుగుతున్నాయన్నారు. అందోలు%-%జోగిపేట మున్సిపాలిటీ ప్రారంభం నుంచి అన్నాసాగర్ దర్గా వరకు రోడ్డు వెడల్పుతో పాటు డివైడర్, సెంటర్ లైటింగ్‌ను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. జోగిపేటను వ్యాపార పరంగా వృద్ధి పరిచి, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు అజ్జమర్రి నుంచి జోగిపేట వరకు కొత్తగా రోడ్డు పనులను చేపడుతున్నామన్నారు. నియోజకవర్గానికి సంబంధించి ఏలాంటి సమస్యనైనా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు నా వంత ప్రయత్నం ఉంటుందని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులను తరితగతనే నాణ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, జిల్లా మార్కెట్ అధికారి రియాజ్, మార్క్‌ఫేడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్, ఆర్‌డీవో పాండు, మాజీ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, పి.ప్రవీణ్ కుమార్, హరికృష్ణాగౌడ్, డి.శంకర్, నాని నాగరాజ్, ప్రదీప్‌గౌడ్, రాములు, మల్లయ్య, డెవిడ్, దుర్గేష్, చందర్, సత్యం, ఎంపీడీవో రాజేష్, కమీషనర్ రవీందర్, సెక్రటరీ సునిల్, మాజీ ఎంపీటీసీలు డీజీ.వెంకటేశం, రాజిరెడ్డి, శివరాజ్, నాయకులు గజ్జడ కిషన్, పోలీస్ కృష్ణ, వినయ్ గౌడ్, నిమ్మ రమేష్, మెదక్ మాజీ జడ్పీ కో అప్షన్ యూసుఫ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. %-%శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి: చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్ వద్ద రూ. 6.20 కోట్లతో కేజీబీవీ భవనం, రూ.2.56 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలకు శంకుస్థాపన చేశారు. అందోల్%-%జోగిపేట మున్సిపాలిటీ ఎంట్రెన్స్‌లో రహదారిపై రూ. 2 కోట్లతో స్వాగతం బోర్డు కమాన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అందోలు పాలిటెక్నిక్ కళాశాలల వద్ద ఇరువైపుల రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌లను ప్రారంభించారు. కేజీబీవీ పాఠశాలలో రూ.2.20 కోట్లతో అదనపు తరగతి గదులను, సీఎస్ఆర్ నిధులతో (అరబిందో) గురుకుల పాఠశాలలో నిర్మించిన వెయిటింగ్ హాల్, టాయిలేట్స్‌ను ప్రారంభించారు. అందోలు వద్ద రూ.5.75 కోట్లతో ఆర్‌డీవో కార్యాలయం, నివాస భవనాలకు, ఐసీడీఎస్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.2 కోట్లతో చేపట్టనున్న స్వామి వివేకానంద పార్కులో సుందరీకరణ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జోగిపేట మార్కెట్ యార్డులో సీసీ రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్, వెయిటింగ్ హాల్, కంపౌండ్ వాల్ వంటి పనులను రూ.7.23 కోట్లతో చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. నేరడిగుంటలో రూ.2.45 కోట్లతో చే పట్టనున్న పీహెచ్‌సీ భవనాన్ని నిర్మించేందుకు మార్కెట్ యార్డు ప్రాంగణంలోనే శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ పథకం సంబంధించిన రూ.5 లక్షలతో నిర్మించిన మోడల్ హౌస్‌ను మంత్రి ప్రారంభించారు.

ఓవరాల్ ఛాంపియన్ గా చింతమడక

జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

సిద్ధిపేట రూరల్, మేజర్ న్యూస్:

మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ గా చింతమడక జడ్పీహెచ్ఎస్ స్కూల్ స్టూడెంట్స్ నిలిచారు. సిద్ధిపేట రూరల్ మండల స్కూల్ గేమ్స్ సమైక్య ఆధ్వర్యంలో చింతమడక స్కూల్ లో రెండు రోజులు పాటు జరిగిన పోటీలలో మండలంలోని 12 ఉన్నత పాఠశాల చెందిన 750 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి మండల విద్యాధికారి కొత్త రాజిరెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 14, 17 విభాగాలలో బాల బాలికలకు వేరేవేరుగా వాలీబాల్, కోకో, కబడ్డీ లతో పాటు 12 కేటగిరిలో పోటీలు నిర్వహించి, అందులో అత్యధిక విజయాలు సాధించి 68 పాయింట్లు సాధించిన చింతమడక స్కూల్ ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రమణారెడ్డి, బాల్ రాజు, మండల ఎస్జీఎఫ్ సెక్రటరీ ఏర్వ అశోక్, పీడీ లు వెంకటస్వామి, సుశీల, శారద, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు....

మద్దూరు/మేజర్ న్యూస్....

మద్దూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఎస్ జి ఎఫ్ క్రీడలు గురువారం ముగిశాయి. ఈ క్రీడల్లో పాల్గొని ప్రథమ,ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థులకు ఎంపీడీవో రామ్మోహన్, విద్యాశాఖ అధికారి ఎంఈఓ వరదరాజు చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్, ఎంఈఓ వరదరాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన క్రీడాకారులు ఎవరు నిరాశ చెందకుండా పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గద్ద వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, ఈ కార్యక్రమ ఇంచార్జ్ బాకీ చంద్రబాను, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కార్యదర్శి ఇంతియాజ్, మహమ్మద్ ఉమర్, కొండయ్య, ప్రవంతి, ప్రేమ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట మున్సిపల్ సందర్శించిన రాష్ట్ర మున్సిపల్ అసిస్టెంట్ డైరెక్టర్ జోష్ణ

రామాయంపేట మేజర్ న్యూస్

రామాయంపేట పట్టణంలోని వందరోజుల ప్రణాళికలో భాగంగా గురువారం నాడు రాష్ట్ర మున్సిపల్ కార్యాలయం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ జోష్ణ రామయంపేట మున్సిపల్ పట్టణంలోని వందల రోజుల ప్రాణాలికలో భాగంగా పట్టణంలోని శానిటేషన్ పనులు వాటర్ ట్యాంకులు హరితహారం నర్సరీ పార్కులు వాల్ పెయింట్స్ ద్వాక్రా గ్రూపుల గ్రూపుల యొక్క చేపట్టబడిన పనులను పర్యవేక్షించినారు మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ ఏ ఈ మహేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ సైదయ్య మున్సిపల్ సిబ్బంది చల్మెడ ప్రసాద్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి....

దుబ్బాక మేజర్ న్యూస్:

ఈనెల 6న దుబ్బాక పట్టణంలో జరిగే వినాయక విగ్రహాల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు దుబ్బాక పుర కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని పెద్ద చెరువును దుబ్బాక ఎస్సై కీర్తి రాజు పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు కట్టపై లైటింగ్ ఏర్పాటుతో పాటు కట్ట మెట్ల వద్ద అపరిశుభ్ర పరిసరాలను తొలగించాలని పుర సిబ్బందికి సూచించారు. నిమజ్జనానికి గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నామని చెరువు కట్ట వద్ద క్రేన్ ఏర్పాటు చేసి దాని ద్వారా విగ్రహాల నిమజ్జనం చేపడతామని కమిషనర్ తెలిపారు. ఆయనతో పుర పాలిక మేనేజర్ శ్రీనివాస్ పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజా ప్రసార వ్యవస్థ ప్రారంభం

సంగారెడ్డి, సెప్టెంబర్ 4: కలెక్టరేట్ మేఱర్ న్యూస్.

సంగారెడ్డి పట్టణంలోని ఐబి, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రసార వ్యవస్థ (పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్)ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సిలారపు దామోదర రాజనర్సింహ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కూర్, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి తదితరులు హాజరయ్యారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ వివరాలను వెల్లడించారు.ఎస్పీ మాట్లాడుతూ... "ఈ ప్రజా ప్రసార వ్యవస్థ ద్వారా ప్రజలకు ఆన్లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు సేఫ్టీ వంటి అంశాలపై నిరంతరం అవగాహన కల్పిస్తాం. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ప్రజలకు చైతన్యం కల్పించే విధంగా సందేశాలు వినిపిస్తాయి" అని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. "జిల్లా పోలీసు శాఖ ప్రజలలో చైతన్యం కల్పించడానికి చేపట్టిన ఈ ప్రజా ప్రసార వ్యవస్థ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రజలు వీటి ద్వారా అందించే సూచనలను పాటించి సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలి" అని సూచించారు.కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి, ఎస్ఐ రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్య ను దర్శించుకున్న...కాట శ్రీనివాస్ గౌడ్....

అమీన్ పూర్ మేఱర్ న్యూస్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని, గుట్ట కమాన్, క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు, నిర్వహించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్,ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కావడంతో గణనాథులను నాయకులతో కలిసి దర్శించుకున్న కాట శ్రీనివాస్ గౌడ్ , ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.శ్రీ సిద్ధి గణపయ్య దర్శన భాగ్యంతో పటాన్ చేరు నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథులను, కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటసుదా రాణి ,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పుష్ప నాగేష్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ జైలు ఆకస్మికంగా సందర్శన.

సంగారెడ్డి మేఱర్ న్యూస్ ప్రతినిధి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు.మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య , జైలు సిబ్బంది పాల్గొన్నారు.

యువకుల బైండోవర్

మద్దూర్/మేఱర్ న్యూస్....

ఎస్సై విధులకు ఆటంకం కలిగించిన ఎనిమిది మంది యువకులను తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. ఈనెల రెండవ తేదీన హుస్నాబాద్ డివిజన్ లోని అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్ నైట్ డ్యూటీ చేస్తుండగా దూల్మిట్ట మండలంలోని శిబ్బి తండాకు చెందిన యువకులు గణేష్ నిమజ్జనం కోసం ఊరేగింపు చేస్తున్న క్రమంలో డిజె సౌండ్ పెద్దగా పెట్టడంతో యువకులను పిలిచి ఎస్ఐ డీజే సౌండ్ ను బంద్ చేయాలని సూచించారు. దీంతో ఎస్సైతో యువకులు దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. అక్కన్నపేట ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎనిమిది మందిని దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

వ్యవసాయ విద్యార్థుల పొలం బాట

మేఱర్ న్యూస్, నరగునూరు:-

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని సిరిసిల్ల బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం పొలం బాట పట్టారు. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బుధవారం చైత్ర పర్యటనలో భాగంగా ముండ్రాయిలోని రాగుల మోహన్ సమగ్ర వ్యవసాయ విధానం యానిట్లను సందర్శించారు. డెయిరీ పరిశ్రమ, పశు గ్రాసం పెంచే విధానం, ఇతర కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రాగుల రాజు పట్టు పురుగుల పరిశ్రమను సందర్శించారు. సందర్భంగా పట్టుపురుగులను పెంచే విధానాన్ని తెలుసుకున్నారు. కరుణాకర్ రెడ్డి వరి పొలాన్ని సందర్శించి విత్తన ఉత్పత్తి, పంట నిర్వహణ పద్ధతులు, పురుగు మందుల వాడకం వంటి అంశాలపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్లలోని బీజేఆర్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు మధుకర్ రావు, సాయి కుమార్, తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్.వల్లవి , బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల సిరిసిల్ల విద్యార్థులు దాక్షాయని, అర్చన, గాయత్రి, హుమా నజమ్, కాశిఫ సుమయ్య, అలేఖ్య రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఇరువురిపై కేసు

మద్దూర్/మేఱర్ న్యూస్....

మద్దూరు మండల కేంద్రానికి చెందిన ఓ ఇంటి పై దాడి చేసిన ఘటనలో ఇరువురి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన అల్ద నరేష్ (25) అదే గ్రామానికి చెందిన బోడిగం శిరీష (21) ఇరువురు ఈనెల 1వ తేదీన ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలిపారు. తమకు తెలియకుండా తమ కూతురును తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడని నరేష్ పై శిరీష కుటుంబ సభ్యులు కోపం పెంచుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శిరీష తండ్రి బోడిగం కృష్ణమూర్తి అతని కుమారుడు ఆంజనేయులు వెళ్లి నరేష్ ఇంటిపై దాడి చేసి అతని తల్లి మల్లవ్వ చెల్లెలు అంజలిని కొట్టినట్లు తెలిపారు. దీంతో మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా రాజగోపాలపేట పాలిటెక్నిక్ ఉపన్యాసకుడు

మేఱర్ న్యూస్, నంగునూరు:-

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో సీనియర్ ఉపన్యాసకుడు (లెక్చరర్) వి.రామకృష్ణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక య్యారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో వి. రామకృష్ణ సీనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. రామకృష్ణ సేవలను గుర్తించిన రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రభుత్వానికి ప్రతిపాదించింది. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రామకృష్ణను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసింది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణను రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధాన ఆచార్యుడు శ్రీ అలుగోజు గోవర్ధన్, వివిధ విభాగాల అధిపతులు అభినవ్, షెహబాజ్, రాజు ఉపన్యాసకులు పాతూరి శ్రీనివాసరెడ్డి, రాజమౌళి, కవిత, జ్యోతి, శ్రీనివాస్ పరిపాలనధికారి రాజేష్, కమాల్ అహ్మద్ తదితరులు అభినందించారు.

బ్రాంచ్ మేనేజర్ కు సన్మానం

మద్దూర్/మేఱర్ న్యూస్

మద్దూరు మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో గత నాలుగు సంవత్సరాలుగా బ్రాంచ్ మేనేజర్ గా పనిచేసి హైదరాబాదుకు బదిలీపై వెళ్లిన హరి ప్రసాద్ ను గురువారం ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన ఖాతాదారులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని మనోహర్, కుందారపు సురేందర్, కొరిగింజ శేఖర్, పిడిశెట్టి రాజు, మంద సుమన్, చిగుళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దశాబ్దాల కల నెరవేర్చ.

మెదక్ ఎంపీ రఘునందన్ రావు....

చేగుంట:: మేజర్ న్యూస్::

చేగుంట రైల్వే గేటు పై రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రజల దశాబ్ద కల అని, దానిని నిర్మింప చేసే అవకాశం తనకు దక్కగా, భూమి పూజ చేయడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గురువారం చేగుంట లోని రైల్వే గేటు పై రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే డి.ఆర్.ఎం సంతోష్ కుమార్ వర్మతో కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44వ జాతీయ రహదారిపై నుండి చేగుంట మీదుగా మెదక్ చేరుకునేందుకు ప్రయాణించే ప్రయాణికులకు రైల్వే గేటు చాలా ఇబ్బంది కలిగించేది అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఈ సమస్య ఎప్పుడు తీరుతుందోనని ఎదురు చూశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రైల్వే శాఖ మంత్రి అశ్విన్ కుమార్ వైష్ణవ్ సహకారంతో బ్రిడ్జి మంజూరీ చేయించడం జరిగిందన్నారు. మంత్రి గారి అనుమతితో తాను భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు మాటలు చెప్పుతూ కాలం వెళ్లదీసే నాయకులలా ఉండడం తనకు చేతకాదని, ఎల్లవేళల మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి పనిచేస్తానని తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం 3800 కోట్లతో ముధోల్ నుండి డోన్ వరకు డబ్లింగ్ రైల్వే ప్రాజెక్టు మంజూరు చేయడం జరిగిందని,ఆ పనులు మొదలయ్యాయని తెలిపారు. అందులో భాగంగా చేగుంటకు కూడా రెండో రైల్వే లైన్ తో పాటు రెండవ ప్లాట్ఫామ్ కూడా వేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం దేశంలోని ప్రతి పేదవాడికి చేరేలా నరేంద్ర మోడీ పని చేస్తున్నారని కొనియాడారు. మెదక్ జిల్లా తమ అడ్డాగా చెప్పుకునే టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను కాదని ప్రజలు ఎంపీగా తనకు అవకాశం ఇచ్చారని,వారి సంక్షేమం కోసమే నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ప్రజల కోరిక మేరకు చేగుంటలో రాయలసీమ,దేవగిరి ఎక్స్ప్రెస్ రైల్లను ఐదు నిమిషాల పాటు ఆపాలని డి.ఆర్.ఎం సంతోష్ వర్మను ఆయన కోరారు. చేగుంటలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్న తన కోరిక మేరకు పది రోజుల్లో కౌంటర్ ఏర్పాటు చేస్తానని డిఆర్ఎం తెలిపారు అన్నారు. ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వల్ల మెదక్ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికుల ఇబ్బంది పూర్తిగా తొలగుతుందన్నారు. 18 నెలలలో ఈ నిర్మాణం పూర్తిచే యాలని కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. ఈ నిర్మాణం వల్ల ప్రతి అర్ధగంటకు గేటు వల్ల ప్రయాణికులు 10 నుండి 20 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చేదని, ఆ ఇబ్బంది 18 నెలల తర్వాత ఉండబోదన్నారు. నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి, పూర్తి చేయిస్తానన్నారు.నాటి బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. చేగుంట రైల్వే గేటు పై రోడ్డు ఓవర్ బ్రిడ్జి 2016 లోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. నాటి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం 50% నిధులను మంజూరు చేయకపోవడం వల్ల బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయిందన్నారు. దానిని తిరిగి మంజూరి చేయించడం జరిగిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను 50 శాతం నిధులు ఇవ్వాల్సిందిగా కోరగా తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసే స్థితిలో లేదని చేతులెత్తేసారన్నారు. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ బ్రిడ్జి నిర్మాణం విషయంలో పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్ల, ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలన్న లక్ష్యంతో కేంద్ర రైల్వే శాఖ మంత్రి ని ఒప్పించి పూర్తి కేంద్ర నిధులను బ్రిడ్జి నిర్మాణం చేసే విధంగా మంజూరి చేయించడం జరిగిందన్నారు. 48 కోట్ల 77 లక్షలతో ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఎం సంతోష్ కుమార్ వర్మ మాట్లాడుతూ ప్రజల సర్దుపాయాల కల్పనలో ఎప్పుడు రైల్వే శాఖ ముందుంటుందని,ప్రజలు కోరిన సమస్యలు నిజమైతే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మెదక్ రోడ్డున నిత్యం తిరిగే వేలాది వాహనాలకు చేగుంట రైల్వే గేటు ఇబ్బందికరంగా ఉందన్న విషయాన్ని గ్రహించిన ఎంపీ రఘునందన్ రావు కేంద్ర మంత్రిని ఒప్పించి బ్రిడ్జి మంజూరు చేయించారని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల రోడ్డు, రైల్వే ప్రమాదాలు పూర్తిగా నివారించబడతాయన్నారు. రోడ్డు ప్రయాణికులకు ఇంతవరకు కలిగిన అసౌకర్యం పూర్తిగా తొలగిపోయి,సమయం మిగులుతుందన్నారు. 48. 77 కోట్లతో నిర్మించే ఈ బ్రిడ్జి ఒక చారిత్రాత్మక ఘటనగా ఆయన పేర్కొన్నారు. ఎంపీ రఘునందన్ రావు కోరిక మేరకు రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మాసాయిపేట,నార్సింగి మండలాల అధ్యక్షులు, నాయకులు మంద బాలచందర్, సిద్ధి రాములు, కర్ణ పాండు, చింతాల భూపాల్, హరి శంకర్, కొండి స్వామి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగవైభవంగా గణపయ్య శోభయాత్ర

జహీరాబాద్ మేజర్ న్యూస్ :

జై గణేష్ జై జై గణేష్ అంటూ గ్రామంలో భక్తులు గణపయ్య శోభ యాత్రలో పాల్గొని వినాయకుడిని ఘనంగా నిమజ్జనం నిర్వహించారు.నవ రాత్రి ఉత్సవాలలో భాగంగావినాయక చవితి పండుగను పురస్కారించుకొని గణపతి మండపాలను ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న గణనాథునికి భక్తులు ఎంతో భక్తీ శ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం నాడు మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో ఆట పాటలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు ఎంతో భక్తీ శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు కోలాహాటం, చిన్నారుల ఆట పాటలతో ఘనంగా జరుపుకున్నారు. గణపయ్యకు గ్రామంలో ప్రధాన వీధుల గుండా అడుగడుగునా భక్తులు నీరాజనాలు పలుకుతూ గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణపయ్య నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో పూజలందుకున్న గణనాథునికి భక్తులు ఉండ్రాలు, నైవేద్యం, పంచభక్ష పరమన్నంతో గణపయ్యకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన గణేష్ కమిటి యూత్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, రవికుమార్ సంజీవరెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గొల్ల రాజు, ఎన్. శంకర్, గ్రామ ప్రజలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

పాపన్నపేట మేజర్ న్యూస్:

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు నవ యువ సేవా సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన,, క్విజ్, పాటల పోటీలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు వీరు నిర్వహిస్తుంటారు. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ బహుమతుల పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాసరావు తోపాటు నవ యువసేవ సంఘం సభ్యులు, నిర్వాహకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

పాపన్నపేట మేజర్ న్యూస్:

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో ప్రతాప్ రెడ్డి అన్నారు.పాపన్నపేట గ్రామానికి చెందిన నవయువ సేవా సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్విజ్, వ్యాస రచన, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.గణేష్ మండలి పూజా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు మేలు చేకూర్చే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాక్షించారు.సంఘం సభ్యులను అభినందించారు.పాపన్నపేట, కుర్తివాడ కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు విశ్వనాథం, అంజాగౌడ్, నాగరాజు, మోహన్ రావు, అనిల్, నవయువ సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గంతో ప్రశాంతత

కొడిపల్లి మేజర్ న్యూస్ :

ప్రతి ఒక్కరు భక్తి మార్గంతో నడిస్తే ప్రశాంతత చేకూరుతుందని కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రమైన కొడిపల్లి లోని చత్రపతి శివాజీ యూత్ గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా సహకారంతో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు ప్రతి ఒక్కరు వారం రోజులపాటు నియమ నిష్ఠలతో ఉండి ఎంతో భక్తిగా కొలుస్తారని దీంతోపాటు ప్రతి ఒక్కరిలో భక్తితో మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. తొమ్మిది రోజులపాటు ఒక్కో రోజు ఒక్కో పూజ అందుకునే గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, వెంకటేష్ గుప్తా, లక్ష్మణ్, మక్కాల్, చత్రపతి శివాజీ యూత్ గణేష్ మండప సభ్యులు ఉన్నారు.

వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే

రామచంద్రాపురం మేజర్ న్యూస్

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను గురువారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు దర్శించుకున్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. శనివారం నిర్వహించనున్న నిమజ్జనం సందర్భంగా.. అన్ని చెరువుల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, రాజు రఘురాం రెడ్డి విట్టల్ బాల్రెడ్డి అరుణ్ సింగ్ శ్రీనివాస్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్

వినాయక నిమర్జనం పురస్కరించుకొని సదాశివపేటలోని ఉభ చెరువు వద్ద వినాయక నిమజ్జన్న ఏర్పాట్లను నిర్మల జగ్గారెడ్డి పరిశీలించారు. నిమజ్జనానికి సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ, సిడీసి చైర్మన్ రాంరెడ్డి, సిఐ వెంకటేష్ మునిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

కన్నుల పండగ గా గణపతి పూజ మహోత్సవం:

కొల్చారం మేజర్ న్యూస్

కొల్చారం మండల కేంద్రంలో గణపతి నవరాత్రులు చివరి రోజున గురువారం గణపతి పూజ కన్నుల పండగ జరుపుకున్న భక్తులు కొల్చారం శివాలయం లోని వినాయక పూజా కార్యక్రమంలో తమ్మలి ప్రియాంక సంతోష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు వేద పండితులు కోలాచల శ్రీనివాస శర్మ వేదమంతాలతో పూజా కార్యక్రమాలు తమ్మలి సంతోష్ దంపతులు చేత జరిపించారు పూజ అనంతరం దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వినాయక మండలి సభ్యుల తో పాటు గంగసాని రాజిరెడ్డి వడ్ల ప్రభాకర్ పట్లూరి నర్సింలు చెన్నయ్య వడ్ల శివకుమార్ వనమాల శ్రీధర్ ముత్యం రఘు బిట్ల అశోక్ శ్రీకాంత్ చౌదరి గారి సంతోష్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

విద్యా ప్రగతికి పెద్దపీట ....

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,

పుల్మల్ మేజర్ న్యూస్

అందోల్ నియోజకవర్గం లో విద్యా ప్రగతి పెద్ద పీఠ వేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం అందోల్, చౌటకూర్ మండలాల లోని పలు అభివృద్ధి , సంక్షేమ , ప్రభుత్వ విద్యాసంస్థలలో రూ. 31.24 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడారు. .. లిరాష్ట్రంలో అందోల్ నియోజకవర్గాన్ని విజ్ఞాన భాండాగారం గా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల విద్యాసంస్థలు రానున్న మూడు సంవత్సరాల్లో దశల వారీగా పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు మంత్రి తెలిపారు విద్యాసంస్థల లో కావలసిన మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తున్నామన్నారు. గురువారం అందోల్, చౌటకూర్ మండలాలలో రూ. 31.24 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ లో కోట్లతో నిర్మించనున్న కేజీబీవీ పాఠశాల భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం సుల్తాన్పూర్ లో రూ .2.56కోట్ల తో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అందుల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ రెండు కోట్లతో నిర్మించనున్న స్వాగత తోరణం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అందంలోని మహిళా నర్సింగ్ కళాశాల మహిళా పాలిటెక్నిక్ కళాశాల కేజీబీవీ విద్యాసంస్థల వద్ద లక్షలతో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ను మంత్రి ప్రారంభించారు. అందోల్ కేజీబీవీ రూ.2.20 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పేరెంట్స్ వెయిటింగ్ హాల్ టాయిలెట్ బ్లాక్ లను మంత్రి ప్రారంభించారు. ఆందోల్ లో రూ.5.75 కొట్టతో నిర్మించనున్న రెవెన్యూ డివిజనల్ నూతన కార్యాలయ నిర్మాణం పనులకు శంకు మంత్రి శంకుస్థాపన చేశారు . ప్రభుత్వ విద్యాసంస్థలు శానిటేషన్ కార్యక్రమాలలో మున్సిపల్ సిబ్బంది సహకారం తీసుకొని విద్యాసంస్థల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సిబ్బందికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇళ్లను మంత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన వసతి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇంటి కలలు నెరవేర్చేలా ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సాధించిందని తెలిపారు.కొత్త మోడల్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతనిస్తూ, లబ్ధిదారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలతో కూడిన గృహాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్ డి ఓ పాండు స్థానిక ప్రజాప్రతినిధులు, పిసిసి ఉపాధ్యక్షులు మరెల్లి సంగమేశ్వర్, పుల్మల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు దుర్గారెడ్డి, చౌటపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతి దశరథ్, రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, అంజయ్య, గోవర్ధన్, మార్కెడ్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య సురేందర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచులు , మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

గణనాధులకు ఘనమైన వీడుకోలు

చేగుంట,: మేజర్ న్యూస్:

ం వినాయక చవితి పండగ రోజున నెలకొల్పిన గణనాధులను భక్తితో ప్రజలు పూజించగా, నవరాత్రులు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలతో పూజలందుకొని నిమజ్జనానికి బయలుదేరారు. చేగుంటలో వీధి వీధినా యువకులు,కుల సంఘాలు ఏర్పాటుచేసిన మండపాలలో వినాయకునికి వివిధ రకాల ఫలహారాలతో నిత్యం పూజలు నిర్వహించారు. వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు భక్తితో పరవశించారు. ఆది పూజలందుకునే పార్వతీ పరమేశ్వర పుత్రుడైన గణనాధుని తొమ్మిది రాజుల పాటు కొలిచిన భక్తులు ఘనమైన వీడుకోలు పలికేందుకు వాహనాలను సిద్ధం చేశారు. ఆ వాహనాలను వాడవాడలో ఒకరిని మించి ఒకరు పోటాపోటీగా అందమైన పూలతో,విద్యుత్తు లైట్లతో అందంగా అలంకరించారు. డప్పు చప్పులతో, సన్నాయి వాయిద్యాలతో, డిజె సౌండ్ లతో,ఆటపాటలతో గణనాధునికి ఘనమైన వీడ్కోలు పలికారు. గురువారం సాయంత్రం వాహనాలపై గణనాథులు బయలుదేరి, రాత్రి చేగుంట ఊర చెరువులో నిమజ్జనం చేశారు. వచ్చే సంవత్సరం కూడా నిన్ను కొలిచే అవకాశాన్ని, భాగ్యాన్ని మాకు కల్పించాలని మొక్కుతూ భక్తులు గంగమ్మ చెంతకు గణపతిని చేర్చారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఎనర్జీ డ్రింక్

రామాయంపేట మేజర్ న్యూస్

రామాయంపేట లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు మరియు పారిశుధ్య కార్మికులకు ఎనర్జీ డ్రింక్స్ని కమిషనర్ గ దేవేందర్ గారి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి జిల్లా అధ్యక్షులు పోదేండ్ల లక్ష్మణ్ యాదవ్ మరియు వంగరి కైలాస్ గదోమకొండ శ్రీనివాస్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది హాజరై కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది